668) సామంతవరాళి

ప॥ దైవమా నీవెలితేది తమవెలితేకాని। జీవులుపట్టినకొల్ల చేతిలోనే వున్నది॥

చ॥ నిండినవి జగముల నీనామము లనంతము- లండ దలచేవారిభాగ్యమేకాని।
పండియున్న దిదె దేవభక్తి యెందు చూచినాను। దండితోడ బనిగొనె తమనేర్పెకాని॥

చ॥ మనసులలో నున్నది మరి నీపైజ్ఞానము। వొనర దెలిసేవారివోపికేకాని।
ఘనమైనమున్నిటినీకథలెల్లా నున్నవి। వినసేరిచినవారివివేకమే కాని॥

చ॥ శ్రీవేంకటేశ మీముద్ర చెల్లుబడై వున్నది। వేవేగ ధరించేవారివేడుకే కాని।
తావుకొని చేరువ నీదాస్య మిట్టే వున్నది। భావించి నమ్మేటివారిపని యింతేకాని॥